
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం
3 నవంబర్ 2026
పేజీలు : 08



మల్కాజిగిరి తహసీల్దార్ కార్యాలయంలో
వసూల్ రాజాలు

- వ్యక్తిగత సిబ్బంది ఇష్టారాజ్యం
- ఉదయం 11 దాటిన కనిపించని అధికారులు

మల్కాజిగిరి, నవంబర్ 2 (జనంసాక్షి) :

మల్కాజిగిరి తహసీల్దార్ కార్యాలయం అవినీతి, అక్రమాల కు అడ్డాగా మారుతోంది. ప్రజలకు సేవలు అందించాల్సిన చోట, కొందరు సిబ్బంది వ్యక్తిగతంగా ప్రైవేటు వ్యక్తులను నియమించుకొని ఇష్టారాజ్యంగా వసూళ్లకు పాల్పడుతున్నా రు. పని కావాలంటే మా చేయి తడపాల్సిందే, మా మాటే ఇక్కడ చట్టం అంటూ కార్యాలయానికి వచ్చే సాధారణ ప్రజలను, దరఖాస్తుదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ ఈ దందా కొనసాగిస్తున్నారు. దీంతో ప్రభుత్వ ప్రతిష్ట మసకబారడంతో పాటు సామాన్యుల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి.

నిబంధనల ప్రకారం ప్రభుత్వ సేవల కోసం అధికారిక రుసుము మాత్రమే వసూలు చేయాల్సి ఉండగా, ఫీల్డ్ వెరిఫికేషన్ కు వెళ్లిన ప్రైవేట్ సిబ్బంది, దళారులతో చేతులు కలిపి వేలల్లో, ముడుపులు డిమాండ్ చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమంగా తవ్వుతున్న బోర్లు, కుల-ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, భూ రికార్డులు, అర్బన్ సీలింగ్ ల్యాండ్ క్లియరెన్స్ వంటి పనుల కోసం వచ్చిన ప్రజలను రోజుల తరబడి తిప్పుకుంటూ, డబ్బులు ఇస్తేనే ఫైలు కదిలేలా వ్యవహరిస్తున్నారు. ఇలాంటి అక్రమాలు రోజు రోజుకు మితిమీరిపోతున్నాయని దరఖాస్తు దారులు ఆరోపిస్తున్నారు.కార్యాలయంలో ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించడంతో సమయానికి రావలసిన సిబ్బంది కూడా ఇష్టానుసారం 11 దాటిన కార్యాలయానికి రావడం లేదు దీంతో సామాన్య ప్రజలు చెట్ల క్రింద పడిగాపులు కాయాల్సి వస్తుందని దరఖాస్తుదారులు మండిపడుతు న్నారు. ఉన్నతాధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండ టంతో, ప్రైవేట్ వ్యక్తులు కార్యాలయంలో తిష్ట వేసి పైరవీకారులతో చేతులు కలిపి బహిరంగంగానే చక్రం తిప్పుతున్నారు. చిన్న చిన్న పనులకు కూడా రేట్లు నిర్ణయించి, రోజువారీ లక్ష్యాలతో వసూళ్ల పర్వం సాగిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి.ప్రభుత్వ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించాల్సిన బాధ్యత కలిగిన అధికారులు ఇప్పటికైనా నిద్రలేవాలని, మల్కాజిగిరి తహసీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



అక్షర దీపం ఆత్మహత్య

- కాకతీయ యూనివర్సిటీలో షాద్ నగర్ పట్టణానికి చెందిన,లా విద్యార్థిని,చంద్రకళ ఆత్మహత్య..
- 2024,నవంబర్ 17న, పూరి గుడిసెలో వెలుగుతున్న అక్షర దీపం అంటూ..
- ప్రత్యేక కథనాన్ని ప్రచురించిన "జనంసాక్షి"




పేజీలో చూడండి


పట్టభద్రుల ఓటరు నమోదుపై అధ్యాపకులకు అవగాహన కల్పించాలి

ఎర్రమంజిల్‌లో దరఖాస్తు ఫారాలు పంపిణీ చేసిన బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ మన్నె గోవర్ధన్ రెడ్డి



ఖైరతాబాద్, నవంబర్ 2 (జనంసాక్షి) : మహబూబ్‌నగర్- రంగారెడ్డి- హైదరాబాద్ పట్టభద్రు ల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను వేగవ ంతం చేయాలని ఖైరతాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ మన్నె గోవర్ధన్ రెడ్డి (ఎంజీఆర్) కోరారు. ఇందులో భాగంగా ఖైరతాబాద్ నియోజకవర్గం ఎర్రమంజిల్ డివిజన్ లోని ఎర్రమంజిల్ ప్రైమరీ హైస్కూల్‌లో అధ్యాపకులకు పట్టభద్రుల ఓటరు నమోదు దరఖా స్తు ఫారాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మన్నె గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకునేలా అధ్యాపకులు చొరవ చూపాలని సూచించారు. ఓటరు నమోదు ప్రాధాన్యతపై తోటి అధ్యాపకులకు, అర్హులైన పట్టభద్రులకు అవగాహన కల్పించాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. పట్టభద్రుల ప్రజాస్వామ్య భాగస్వామ్యాన్ని పెంపొందించేం దుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గజ్జల ఆనంద్, రామ ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్, శ్యామ్ గౌడ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.





తెరవెనుక పొలిటికల్ స్కెచ్

ప్రజాసేవ ముసుగులో 'వలస' పెట్టుబడులా?

- స్థానికత లేనివారికి యాలాలపైనే ఎందుకంత ప్రేమ?
- కుటుంబ శుభకార్యాల పేరుతో ప్రచార ఆర్భాటాలు
- ఫాటోల ప్రచారం.. ఓట్ల రాజకీయాలపై మండలంలో చర్చ

లోపలి పేజీలో

వికారాబాద్ జిల్లా యాలాల మండలంలో ఇటీవల చోటుచేసుకుంటున్న కొన్ని స్వచ్ఛంద కార్యక్రమాలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. స్థానిక పరిస్థితులపై పెద్దగా అవగాహన లేని కొందరు వ్యక్తులు, సంస్థలు సుదూర ప్రాంతాల నుంచి వచ్చి ఒక్కసారిగా సేవా కార్యక్రమాలు చేపట్టడం వెనుక రాజకీయ ప్రయోజనాలు ఉన్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. స్థానికంగా కొందరి మార్గదర్శకత్వం లో సాగుతున్న ఈ కార్యక్రమాలు ప్రజాసేవ కోసమా? లేక భవిష్యత్తు రాజకీయ అవసరాల కోసం ముందస్తు పెట్టుబడులా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

యాలాల, నవంబర్ 2 (జనంసాక్షి):

అల్పాహారంతో విద్యార్థులలో పోషక విలువలు

పెరుగుతాయి గ్రామ సర్పంచ్ నాగరాజుయాదవ్



నవంబర్ 02 జనం సాక్షి :చౌడాపూర్ మండలం మందిపల్ గ్రామం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అల్పాహారం పెట్టడం ఎంతో ప్రయోజనకరమని,ప్రతి విద్యార్థుల్లో కూడా అల్పాహారంతో పోషక విలువలు పెరగడమే కాకుండా పాఠశాలలో 100% హాజరును పెంపొందించవచ్చు అని అన్నారు. పేద విద్యార్థుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అల్పాహారం,మధ్యాహ్నం భోజన పథకం ను ప్రతి విద్యార్థి సద్వినియోగించుకొని సద్వినియోగించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని గ్రామ సర్పంచ్ నాగరాజు యాదవ్ విద్యార్థిని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నడ్డి మనిషా నవీన్,పాఠశాల కమిటీల చైర్మన్లు సంటి యాదమ్మ,బాలమణి,గ్రామ పంచాయతీ కార్యదర్శి శైలజ రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వార్డు మెంబర్లు చందు,విజయ్ కుమార్,నరసింహులు, మల్లయ్య, కుమార్, తదితరులు పాల్గొనడం జరిగింది.

పట్టభద్రులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి



రాజేంద్రనగర్, నవంబర్2(జనంసాక్షి)ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, పట్టభద్రులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు తప్పనిసరిగా నమోదు ప్రక్రియలో పాల్గొనాలని మాజీ ఫ్లోర్ లీడర్, మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి కోరారు. సోమవారం మణికొండ ఆర్కే సర్కిల్ వద్ద ఆయన ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటర్గా నమోదు చేసుకోవాలని రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మణికొండ డివిజన్ అధ్యక్షులు బుద్ధోలు శ్రీరాములు, సీనియర్ నాయకులు బషీర్, నార్సింగ్ ఏఎంసి డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు ఈ.గంగాధర్, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.
గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోండి

నవంబర్ 6లోపు అర్హులైన పట్టభద్రులు నమోదు చేసుకోవాలి

శ్రీశైల్ రెడ్డి



యాలాల నవంబర్ 2 (జనం సాక్షి): గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు గడువు నవంబర్ 6తో ముగియనున్న నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులంతా వెంటనే తమ ఓటు నమోదు చేసుకోవాలని తాండూరు నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ శ్రీశైల్ రెడ్డి పంజుగుల కోరారు.ఈ సందర్భంగా సోమవారం యాలాల మండలంలోని అగనూరు, యాలాల, దేవనూరు గ్రామాల్లో పర్యటించి పలు పాఠశాలలు, కళాశాలల్లో ఉపాధ్యాయులు, పట్టభద్రులకు ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు.గతంలో ఓటు నమోదు చేసుకున్నవారు సైతం ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం తిరిగి కొత్తగా నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్, శివకుమార్, మెట్లి ఆశన్న, మంత్రి వెంకటయ్య, కృష్ణకుమార్, తిమ్మాయిపల్లి శ్రీనివాస్ రెడ్డి, రాజు నాయక్, పిట్టలి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

వార్తకు స్పందన.వెంటనే శుభ్రం చేసిన పశువుల తొట్టి

- **జనంసాక్షిలో ప్రచురితమైన కథనంపై అధికారుల స్పందన**
- **పంచాయతీ అధికారి శ్రీకాంత్ ఆదేశాలతో చర్యలు**
- **నాచు పట్టిన నీటిని తొలగించి తొట్టిని శుభ్రం చేసిన సిబ్బంది**



ధారూర్,నవంబర్ 02 (జనంసాక్షి)నాచు పట్టిన నీటితో పశువుల దాహం తీరేదెలా.?అంటూ జనంసాక్షి దినపత్రికలో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. ధారూర్ మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో పశువుల తాగునీటి తొట్టి అపరిశుభ్రంగా మారి, నాచు పట్టిన నీరు పశువులకు ఇబ్బందికరంగా మారిన విషయాన్ని పత్రిక వెలుగులోకి తీసుకురావడంతో పంచాయతీ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టారు. ఈ విషయంపై స్పందించిన ధారూర్ మండల పంచాయతీ అధికారి శ్రీకాంత్ గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ కుమార్‌కు వెంటనే ఆదేశాలు జారీ చేశారు. దీంతో గ్రామపంచాయతీ సిబ్బంది పశువుల తొట్టిలో పేరుకుపోయిన నాచు, మురికితో కూడిన నీటిని పూర్తిగా తొలగించి తొట్టిని శుభ్రం చేశారు.పశువులకు పరిశుభ్రమైన తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు.వార్త ప్రచురితమైన వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తే అధికారులు స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకోవచ్చని ఈ ఘటన మరోసారి నిరూపించిందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. జనంసాక్షిలో వచ్చిన వార్తకు స్పందించి వెంటనే చర్యలు తీసుకున్న పంచాయతీ అధికారులకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

ఎండిన పంటలు.. కన్నీటిలో రైతులు.. ఆదుకునే వారేరీ

యాలాల రైతులను తక్షణమే ఆదుకోవాలి : శ్రీశైల్ రెడ్డి



యాలాల నవంబర్ 2 (జనం సాక్షి) : యాలాల మండలంలో కరువు పరిస్థితులతో పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తాండూరు నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ శ్రీశైల్ రెడ్డి పంజుగుల విమర్శించారు.సోమవారం యాలాల మండలంలో పర్యటించిన ఆయన ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించి, నష్టపోయిన రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులు, భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో వరి, కంది, పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. పంటల సాగు కోసం పెట్టిన పెట్టుబడులు సైతం తిరిగి వచ్చే పరిస్థితి లేక రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించిన ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. కరువు ప్రకటించడంతోనే బాధ్యత ముగియదని, వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేయాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన ప్రతి రైతుకు పార్టీలకతీతంగా న్యాయమైన పరిహారం అందించాలని కోరారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాలోనే రైతులు కరువు పరిస్థితులతో ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సైతం రైతుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు నష్టపరిహారం అందించాలని, సాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శ్రీశైల్ రెడ్డి డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ వారి పక్షాన పోరాడుతుందని తెలిపారు.ఈ పర్యటనలో మాజీ జెడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, ఆశన్న, కృష్ణ, రాజుతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ మహా పాదయాత్రకు ఉప్పల్ నుంచి భారీగా తరలివెళ్లిన నాయకులు, కార్యకర్తలు

కాంగ్రెస్ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణకు నినాదం



ఉప్పల్, నవంబర్ 2 (జనం సాక్షి): ప్రజా తీర్పును, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ సంస్థలను గౌరవించని కాంగ్రెస్ విధానాలను వ్యతిరేకిస్తూ బీజేపీ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా పాదయాత్రలో భాగంగా ఉప్పల్ డివిజన్ నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు.ఉప్పల్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు మారినేని పనీంద్ర ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు బయలుదేరారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరవుతున్న ఈ మహా పాదయాత్రకు మద్దతుగా ఉప్పల్ నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లడం ప్రాధాన్యత సంతరించుకుంది.ఈ సందర్భంగా కాంగ్రెస్ విధానాలను వ్యతిరేకిస్తూ, ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ సంస్థల గౌరవాన్ని కాపాడాలనే నినాదంతో బీజేపీ శ్రేణులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

దళితవాడ అంటే అధికారులకు, ప్రజాప్రతినిధులకు అంత చులకనా?

మూడు నెలలుగా మరమ్మతులకు నోచుకోని బోరు మోటార్లో పేరుకుపోయిన చెత్త



కోట్‌పల్లి, నవంబర్ 02 (జనంసాక్షి): కోట్‌పల్లి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో సమస్యలు పేరుకుపోతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో గత మూడు నెలలుగా బోరు పాడైపోయి నిరుపయోగంగా ఉన్నప్పటికీ ఇప్పటివరకు మరమ్మతులు చేయించకపోవడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు కాలనీలోని మురుగు కాలువలు (మోరీలు) చెత్తాచెదారంతో నిండిపోయి ఉన్నప్పటికీ వాటిని శుభ్రం చేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదని వాపోతున్నారు. దీంతో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆందోళన చెందుతున్నారు.దళితవాడలో సమస్యలు ఉన్నాయని తెలిసినా అధికారులు, ప్రజాప్రతినిధులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మూడు నెలలుగా బోరు మరమ్మతులు చేయించకపోవడం, మోరీల్లో చెత్త తొలగించకపోవడం అధికారుల పనితీరుకు నిదర్శనమని విమర్శిస్తున్నారు .ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పాడైన బోరుకు మరమ్మతులు చేయించాలని, మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి కాలనీలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. దళితవాడ ప్రజల సమస్యలను కూడా పట్టించుకొని తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.



పైలెట్ ప్రాజెక్టులో భాగంగా మంగ్రాస్‌పల్లిలో భూ రీసర్వే

- గ్రామ సరిహద్దుల బౌండరీల సర్వే పూర్తి
- 74 సర్వే నంబర్లలో భూ రీసర్వేకు అధికారుల చర్యలు
- మొదటి విడతలో 1 నుంచి 6 సర్వే నంబర్ల పట్టాదారులకు నోటీసులు జారీ



వికారాబాద్ నవంబర్ 2,(జనంసాక్షి):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీసర్వే కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ జిల్లా బంట్వారం మండల పరిధిలోని మంగ్రాస్‌పల్లి, మద్వాపూర్, యాచారం గ్రామాలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారు. ఇందులో భాగంగా మంగ్రాస్‌పల్లి గ్రామంలో భూ రీసర్వే ప్రక్రియను అధికారులు వేగవంతం చేశారు.మొదటగా గ్రామ సరిహద్దుల బౌండరీ సర్వేను అధికారులు ఇప్పటికే పూర్తి చేశారు. అనంతరం గ్రామ పరిధిలోని మొత్తం 74 సర్వే నంబర్లలో భూ రీసర్వే నిర్వహించేందుకు కార్యాచరణ చేపట్టారు. ఇందులో భాగంగా గ్రామంలోని పట్టాదారుల సహకారంతో సర్వే ప్రక్రియను దశలవారీగా కొనసాగిస్తున్నారు.రీసర్వేలో భాగంగా మొదటి రోజు 1వ సర్వే నంబర్ నుంచి 6వ సర్వే నంబర్ వరకు భూములు కలిగిన పట్టాదారులకు అధికారులు నోటీసులు జారీ చేశారు. నిర్ణీత సమయంలో పట్టాదారులు తమ భూములకు సంబంధించిన అవసరమైన పత్రాలతో అందుబాటులో ఉండి సర్వే ప్రక్రియలో పాల్గొనాలని అధికారులు సూచించారు, ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సర్వే కొనసాగుతుందని ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి పట్టాదారు సద్వినియోగం చేసుకోవాలని, భూములకు సంబంధించిన వివరాలను అధికారులకు అందించి రీసర్వే విజయవంతం కావడానికి సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. భవిష్యత్తులో భూ సంబంధిత సమస్యలు తలెత్తకుండా భూముల హద్దులు, విస్తీర్ణం, రికార్డుల వివరాలను పారదర్శకంగా నమోదు చేసుకోవడంలో ఈ రీసర్వే కీలకంగా నిలుస్తుందని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బంట్వారం మండల ఆర్ఐ గోపాల్, జూనియర్ అసిస్టెంట్ నరేష్, జీపీఓ శ్రీవర్ధన్, సర్వేయర్లు రజినీకాంత్, భరత్, వార్డు సభ్యులు పంజుగుల మల్లేశం, కావలికర్ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి వెల్లువెత్తిన అర్జీలు.. 333 దరఖాస్తుల స్వీకరణ

అధికారులు ప్రజా సమస్యల పరిష్కారంపై నిర్లక్ష్యం వహించొద్దు : కలెక్టర్ ప్రియాంక ఆలా



హైదరాబాద్ సిటీ , నవంబర్ 02 (జనం సాక్షి) : ప్రజల నుంచి అందే సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి, సత్వర పరిష్కారం చూపాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రతి దరఖాస్తును శాఖల వారీగా క్షుణ్ణంగా పరిశీలించి, పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కదిరవన్ పలని, జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ నారాయణ, పీడీ అశోక్ చక్రవర్తితో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజావాణి, సీఎం ప్రజావాణి కార్యక్రమాల్లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను మండలాల వారీగా సమీక్షించి, వేగంగా పరిష్కరించాలని సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 333 దరఖాస్తులు అందినట్లు కలెక్టర్ వెల్లడించారు. వీటిలో హౌసింగ్, 2బీహెచ్‌కే శాఖకు సంబంధించి 294, రెవెన్యూ శాఖకు సంబంధించి 20, ఇతర శాఖలకు సంబంధించి 19 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఓ డాక్టర్ సురేందర్, డీఈఓ యాదయ్య, డీఎంహెచ్ఓ డాక్టర్ పి.శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారులు యు.ప్రవీణ్ కుమార్, జి.ఆశన్న, ఇలియాస్ అహ్మద్, రాజేందర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

బాలకృష్ణనగర్ కాలనీల అభివృద్ధికి మరో ముందడుగు



రూ.14 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శ్రీకారం
పనులను ప్రారంభించిన ఆకారపు అరుణ్ పటేల్..
మందముల పరమేశ్వర్ రెడ్డికి కాలనీవాసుల కృతజ్ఞతలు

ఉప్పల్, నవంబర్ 2 (జనం సాక్షి): వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బాలకృష్ణ నగర్ కాలనీల అభివృద్ధికి మరో ముందడుగు పడింది. బాలకృష్ణ నగర్ ఫేజ్-1, ఫేజ్-2, ఫేజ్-3, సబీరా కాలనీ, కురుమ నగర్ ప్రాంతాల్లో సుమారు రూ.14 కోట్ల వ్యయంతో చేపట్టనున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు సోమవారం శ్రీకారం చుట్టారు. ఈ పనులను ఆకారపు అరుణ్ పటేల్ ప్రారంభించారు.గతంలో నిర్వహించిన బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా ఆయా కాలనీల్లో పర్యటించిన ఆకారపు అరుణ్ పటేల్ స్థానికుల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ముఖ్యంగా కాలనీల్లో రోడ్ల దుస్థితిని పరిశీలించి, రోడ్ల నిర్మాణం చేపట్టాలని స్థానికులు చేసిన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్నారు. ఈ విషయాన్ని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు సంబంధిత అధికారులతో చర్చించి రోడ్ల మంజూరుకు కృషి చేశారు.ఈ క్రమంలో సుమారు రూ.14 కోట్ల నిధులతో రోడ్ల నిర్మాణ పనులకు మంజూరు లభించగా, తాజాగా పనులు ప్రారంభం కావడంతో కాలనీవాసుల్లో హర్షం వ్యక్తమవుతోంది. తమ ప్రాంతాల్లో నెలకొన్న రహదారుల సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపి నిధుల మంజూరుకు కృషి చేసిన మందముల పరమేశ్వర్ రెడ్డికి స్థానికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల అవసరాలను గుర్తించి, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా ఆకారపు అరుణ్ పటేల్ పేర్కొన్నారు. అభివృద్ధి పనులకు సహకరించిన నాయకులు, అధికారులు, కాలనీవాసులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షుడు నామ్ రాజ్ రెడ్డి, బాలకృష్ణ నగర్ అధ్యక్షుడు తిక్కరెడ్డి వేణుగోపాల్ చారి, కాసిమ్ గౌడ్, సబీరా కాలనీ అధ్యక్షుడు మహమ్మద్ అశ్వక్, కాలనీవాసులు స్వామి, నాగరాజు, బ్రహ్మయ్య, అరుణ్, సాయి, నరసింహ, రఘు, సాయి, నాగమల్లయ్య, కిషోర్, భాను, భాస్కర్, రంజిత్ రెడ్డి, కృష్ణ గౌడ్, జలంధర్, కృష్ణ, నవీన్, భాష, నాగేష్, బాలాజీ చారి, ప్రవంతి, నాగేష్, రాము, శిమ్ము, పవన్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

బైక్ అదుపు తప్పి వ్యక్తి మృతి

బ్రాహ్మణపల్లి పెద్ద తండాలో విషాదం



దోమ నవంబర్ 02 జనం సాక్షి:వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలో ని బ్రాహ్మణపల్లి పెద్ద తండాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం చెందినట్లు స్థానికులు మరియు పోలీసులు తెలిపారు. బాధితుడు కనిపించకుండా పోవడంతో గత అక్టోబర్ 31వ తేదీన స్థానిక పోలీస్ స్టేషన్‌లో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదైంది. అప్పటి నుంచి గాలింపు చర్యలు కొనసాగుతుండగా, సోమవారం ఉదయం ఆయన రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెంది ఉన్నట్లు గుర్తించడంతో ఆ తండాలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.ఈ దారుణ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మిస్సింగ్ కేసు నమోదు కావడం, ఆ వెంటనే రోడ్డు ప్రమాదంలో విగతజీవుడిగా కనిపించడంతో ఈ ఘటనపై పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు జరుపుతున్నారు. ప్రమాదం ఎలా జరిగింది, దానికి దారితీసిన పరిస్థితులు ఏమిటనే కోణంలో ఆరా తీస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ అకస్మిక మరణంతో మృతుడి కుటుంబంలో రోదనలు మిన్నంటాయి.

మల్కాపూర్ మాజీ సర్పంచ్ అంజయ్య అంత్యక్రియల్లో పాల్గొన్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



నవంబర్02 జనం సాక్షి చౌదాపూర్ మండల్: మల్కాపూర్ మాజీ సర్పంచ్ గజ్జి అంజయ్య గ్రామానికి చేసిన సేవలను పలువురు గుర్తుచేసుకున్నారు. ప్రజలతో మమేకమై గ్రామ అభివృద్ధికి కృషి చేసిన ఆయన మృతి గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన కుటుంబానికి పార్టీ నాయకులు అండగా ఉంటారని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో చౌదాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ రాందాస్, చౌదాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు మేగ్య నాయక్‌తో పాటు చౌదాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

ప్రజావాణికి 116 ఫిర్యాదులు



రంగారెడ్డి, నవంబర్ 2 (జనంసాక్షి)రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 116 ఫిర్యాదులు అందాయి. జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కిరణ్మయి, అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన అర్జీలను సంబంధిత శాఖల జిల్లా అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి, తక్షణమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిరణ్మయి ఆదేశించారు. ప్రజావాణిలో అందిన ప్రతి అర్జీపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని,ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ వెంటనే పరిష్కరించాలని వారు సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు, వారి సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖకు సంబంధించి 67 ఫిర్యాదులు, ఇతర శాఖలకు సంబంధించి 49 ఫిర్యాదులు అందాయి.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారదా దేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నేడు శ్రీరేణుక ఎల్లమ్మ 9వ వార్షికోత్సవ పూజలు

4న శ్రీ రేణుక ఎల్లమ్మ, మాతమ్మ అమ్మవార్ల కు బోనాలు



శామీర్ పేట నవంబర్ 2 (జనంసాక్షి)శ్రీరేణుక ఎల్లమ్మ వార్షికోత్స వంలో నేడు అమ్మవారి కళ్యాణం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మంగళవారం ఉదయం లందకు వెళ్లడం, ఘటము సమర్పించి అనంతరం 11:35 గంటలకు అమ్మవారి కళ్యాణం జరుగుతుందని తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు అమ్మవారికి గ్రామం నుంచి సామూహికంగా బోనా లను ఊరేగింపుగా తీసుకువెళ్లి సమర్పించ నున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని నిర్వహకులు కోరారు.

డ్రైనేజీ పైపైన్ పనులపై సిటిజెన్ కౌన్సిల్ ఫిర్యాదు

రాజేంద్రనగర్,నవంబర్1(జనంసాక్షి)మణికొండలోని ఓయూ కాలనీ నాగమ్మ దేవాలయం నుంచి అంబియన్స్ కోర్టు వరకు వర్షపు నీటి పారుదల పేరుతో చేపడుతున్న పైప్‌లైన్ పనులపై ది సిటీజన్స్ కౌన్సిల్ తరపున ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ పైప్‌లైన్ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను తలపిస్తోందని, దీనిని పందెమువాగులో కలిపితే దుర్వాసనతో పాటు పరిసర కాలనీలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. హ్యూడా కాలనీ, మణికొండ క్వార్టర్స్, ఎంప్లాయీస్ కాలనీ, సాయిరాం కాలనీ, సెక్రటేరియట్ కాలనీ, తిరుమల హిల్స్ తదితర ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయని పేర్కొంటూ పనులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదుపై స్పందించిన అధికారులు ఒకటి రెండు రోజుల్లో మున్సిపల్ చీఫ్ ఇంజనీర్‌కు వివరాలు తెలియజేసి సమస్యను పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు కౌన్సిల్ ప్రతినిధులు తెలిపారు.

సరస్వతి దేవి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం



కుత్బుల్లాపూర్ జనం సాక్షి :కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరా మారం జడ్పీహెచ్ హైస్కూ ల్‌లో శ్రీ సరస్వతీ దేవి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగామాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి హాజరై పాఠశాలలో శ్రీ సరస్వతీ దేవి విగ్ర విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు.

బీజేపీ లేబర్ సెల్ సభ్యుడిగా కృష్ణ గౌడ్



సికింద్రాబాద్ (జనంసాక్షి): బీజేపీ రాష్ట్ర లేబర్ సెల్ కార్యవర్గ సభ్యుడిగా తార్నాక డివిజన్ కు చెందిన కృష్ణ గౌడ్ నియమి తులయ్యారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు చేతుల మీదుగా ఆయన నియా మక పత్రం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో లేబర్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాస్, మహంకాళి జిల్లా ఇంటెలెక్చువల్ సెల్ కన్వీనర్ శ్రీరామ్ వెంకట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు కృష్ణ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల సంక్షేమానికి, పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా కృష్ణ గౌడ్ పేర్కొన్నారు.

జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌తో ఢిల్లీలో చర్చించిన కాంగ్రెస్ నేతలు



జవహర్ నగర్: నవంబర్ 2: (జనంసాక్షి)జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ కారణంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న కాలుష్య సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఢిల్లీలో పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసి డంపింగ్ యార్డ్ సమస్య తీవ్రతను వివరించి, సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పీసీసీ అధ్యక్షుడితో సమావేశమయ్యారు. డంపింగ్ యార్డ్ నుంచి వెలువడుతున్న దుర్వాసన, కాలుష్యం కారణంగా జవహర్ నగర్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు.ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలని, అవసరమైన ప్రభుత్వ స్థాయిలో చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమస్య పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ తరపున కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు బల్లి శ్రీనివాస్, పల్లె సత్యం, పంశరాజ్, మాజీ కార్పొరేటర్ సంగారెడ్డి మనోహర్ రెడ్డి, ప్రేమల శ్రీనివాస్, జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మాట్ల వినయ్ కుమార్, ప్రధాన కార్యదర్శులు గజ్వేల్ శంకర్, డీఎస్ఎస్ వెంకటేశ్వర్లు, నాయకం భాస్కర్, కోశాధికారి పోలాస కిరణ్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వీర్ల భుజంగం, కొలిపాక సాయికిరణ్, కన్నబోయిన రాజు యాదవ్, జడల బాలకృష్ణ, సుబ్రహ్మణ్యం, వడుగు రామకృష్ణ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజావాణికి ఆరుగురు అధికారులు డుమ్మా

హాజరుకాని వారిలో ఇద్దరు బదిలీపై వెళ్లిన అధికారులు



కోట్‌పల్లి, నవంబర్ 02 (జనంసాక్షి): మండల ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి అధికారుల హాజరు చర్చనీయాంశంగా మారింది. సోమవారం కోట్‌పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 15 మంది అధికారులు హాజరు కావాల్సి ఉండగా, కేవలం 9 మంది అధికారులు మాత్రమే హాజరయ్యారు. మిగతా ఆరుగురు అధికారులు హాజరుకలేదు.అయితే హాజరుకాని ఆరుగురు అధికారుల్లో ఇద్దరు బదిలీపై వెళ్లినట్లు సమాచారం. దీంతో మిగతా నలుగురు అధికారులు ఎందుకు హాజరు కాలేదనే అంశం చర్చకు దారితీసింది. వివిధ శాఖలకు చెందిన అధికారులు ప్రజావాణికి హాజరుకా కపోవడం గమనార్హం.మరోవైపు కార్యక్రమానికి హాజరైన అధికారుల్లోనూ కొందరు సమయపాలన పాటించలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. నిర్ణీత సమయానికి హాజరుకావాల్సిన అధికారులు ఆలస్యంగా రావడంతో ప్రజావాణి నిర్వహణపై అసంతృప్తి వ్యక్తమవుతోంది.ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం పొందాలనే ఉద్దేశంతో ప్రజావాణి కార్యక్రమానికి వస్తుంటారు. అయితే సంబంధిత శాఖల అధికారులు అందరూ హాజరు కాకపోవడం, హాజరైన వారిలో కొందరు సమయపాలన పాటించకపో వడం వల్ల ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రభావం పడే అవకాశం ఉంది. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరై ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని మండల ప్రజలు కోరుతున్నారు.

కోమటికుంట చెరువులో వాసవి కన్స్ట్రక్షన్స్ అక్రమ నిర్మాణాలపై తక్షణ చర్యలు తీసుకోవాలి

ఆకుల సతీష్



కుత్బుల్లాపూర్ నవంబర్ 2(జనం సాక్షి)కుత్బుల్లాపూర్ నియోజకవర్గంబాచుపల్లి పరిధిలోని కోమటికుంట చెరువు (ఎఫ్‌టీఎల్), బఫర్ జోన్ పరిధిలో వాసవి కన్స్ట్రక్షన్స్‌కు చెందిన 8, 9వ బ్లాకుల్లో జరిగినట్లు ఆరోపణలు ఉన్న అక్రమ నిర్మాణాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆకుల సతీష్ మెద్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.గతంలో ఈ అంశంపై హైకోర్టును ఆశ్రయించగా, కోర్టు ఉత్తర్వుల ప్రకారం సంబంధిత అధికారులు సమగ్ర చర్యలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ, హైడ్రా అధికారులు చర్యలు తీసుకోవడంలో జాప్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మరోవైపు, వివాదాస్పద హెచ్‌ఎండీఏ ఉత్తర్వులను ఆధారంగా చేసుకుని నిర్మాణ పనులు తిరిగి కొనసాగుతున్నాయనే అంశంపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. జాయింట్ సర్వే నిర్వహించాలని హైడ్రా అధికారులు ఏప్రిల్‌లో సంబంధిత శాఖలకు లేఖలు రాసినా స్పందన లేకపోవడంపై కూడా తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా బాచుపల్లి సాయినగర్‌లోని సర్వే నంబర్ 186లో సుమారు 11 గుంటల ప్రభుత్వ స్థలాన్ని రెవెన్యూ అధికారులు సర్వే చేసి గుర్తించిన నేపథ్యంలో, ఆ స్థలానికి ఫెన్సింగ్ ఏర్పాటు చేసి కాపాడటంతో పాటు ప్రజా ప్రయోజనాల కోసం కమ్యూనిటీ అవసరాలకు కేటాయించాలని మరో ఫిర్యాదు సమర్పించారు.కొంపల్లి సర్వే నంబర్ 100లోని ఆర్మీ భూమి ఆక్రమణ ఆరోపణలపై నిర్వహించిన సర్వే నివేదికను ఇప్పటివరకు అందించకపోవడంపై విచారణ జరిపి, సర్వే నివేదికను అందించాలని, ఆక్రమణలు ఉన్నట్లయితే ప్రభుత్వ భూమిని పరిరక్షించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మరో ఫిర్యాదు చేశారు.ప్రభుత్వ భూములు, చెరువులు, ప్రజా ఆస్తుల పరిరక్షణే లక్ష్యంగా సంబంధిత శాఖల అధికారులు నిర్లక్ష్యం వీడి చట్టప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, మాధవ రావు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షా పాదయాత్రకు తార్నాక బీజేపీ నాయకులు



సికింద్రాబాద్(జనంసాక్షి):కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన 'లోక్‌తంత్ర బచావో -- అరాచక్ హటావో' పాదయాత్రకు తార్నాక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. మహంకాళి జిల్లా బీజేపీ ఇంటెలెక్చువల్ సెల్ కన్వీనర్ శ్రీరామ్ వెంకట్ ఆధ్వర్యంలో సుమారు 250 మంది కార్యకర్తలు ఐదు ప్రత్యేక బస్సుల్లో బషీర్‌బాగ్‌లోని జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి ఎంజే మార్కెట్ వరకు జరిగిన పాదయాత్రలో పాల్గొన్నారు. తార్నాక డివిజన్ అధ్యక్షుడు కంటే కరుణాకర్ ఈ తరలింపు ఏర్పాట్లను సమన్వయం చేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ వెంకట్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రజల హక్కుల సాధన లక్ష్యంగా చేపట్టిన పాదయాత్రకు తార్నాక బీజేపీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందన్నారు. తెలంగాణలో నిరుద్యోగ యువత, ఉద్యోగార్థులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు టీఎస్‌పీఎస్సీ, వీఆర్వో నియామకాల అంశాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనూష, అలేటి సరోజ, శ్రవణ్, కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులు రాక ప్రజావాణి వెలవెల

మర్పల్లి నవంబర్ 02 (జనంసాక్షి) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం ప్రజలు రాక విలవిల బోతుంది. ప్రజలు పెద్దగా హాజీలు కాకపోవడంతో కార్యాలయం బోసిపోయింది. మండలంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో కేవలం ఒకరిద్దరు తప్ప ప్రజలు ఎవరూ దరఖాస్తులు చేసుకోవడానికి రావడం లేదు. అయితే ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు ఎందుకు దరఖాస్తు చేసుకోవడం లేదు ? అధికారులు అందుబాటులో ఉండడం లేదా ? సమస్యలు పరిష్కారం కావడం లేదా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. దరఖాస్తు తక్కువ సంఖ్యలో రావడానికి గల కారణాలను అధికారులు పరిశీలించి, ప్రజావాణిపై గ్రామాలలో అవగాహన కల్పించవలసిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నాడు ఎంపీడీవో శాంతమ్మ ఆధ్వర్యంలో ఉదయం 10 నుండి 1:00 వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 18 మంది అధికారులు హాజరైనట్లు రెండు దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో తెలిపారు. ఒకటి



విద్యుత్ శాఖకు సంబంధించి, రెండవది బీసీ హాస్టల్ కు సంబంధించి రెండు దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఇట్టి దరఖాస్తులను సంబంధిత అధికారులకు అందజేసి తక్షణ చర్య తీసుకోవాలని అప్పగించారు. మండల పరిధిలోని గ్రామాలలో ఏవైనా సమస్యలు ఉంటే ప్రజావాణిలో దరఖాస్తు చేయాలని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి, ఏవో శ్రీకాంత్, ఎం పి ఓ శ్రీనివాస్, అంజిరెడ్డి, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరు పట్టభద్రుల ఓటరు నమోదు చేసుకోవాలి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

కుత్బుల్లాపూర్ నవంబర్ 2(జనం సాక్షి)శేరిలింగంపల్లి నియోజకవర్గానికి సంబంధించి పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమంపై బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు సంబంధిత నాయకులతో చందానగర్ మక్తా-మియాపూర్ డివిజన్ల ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కూకట్పల్లి నియోజకవర్గ శాసన సభ్యులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై నాయకులతో చర్చించి, అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. గత పట్ట భద్రుల ఓట్ల జాబితా ఆధారంగా పూర్తి వివరాలు సేకరించి అర్హులైన ప్రతి ఒక్కరు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. నవంబర్ 6 చివరి తేదీ కావడంతో ఓటర్ నమోదు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయం కోసం నాయకులు అభిమానులు కార్యకర్తలు బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. నాయకులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.మన ఇళ్లలోని పట్టభద్రులతోపాటు కాలనీ, డివిజన్ తో పాటు పరిచయం ఉన్న ప్రతి ఒక్కరి ఇళ్లలో పట్టభద్రులను గుర్తించి ఓటర్ నమోదు చేపించాలి.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల నమోదు ప్రక్రియ మొదట మన ఇంటి నుంచి ప్రారంభ



మవ్వాలి.గతంలో ఓట్లు వేసిన పట్టభద్రులు కూడా తిరిగి ఓటర్ నమోదును చేపించుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలి.రాష్ట్రంలో కెసిఆర్ నాయకత్వాన్ని తిరిగి 70 శాతం మంది ప్రజలు కోరుకుంటున్నారని, ఎన్నికలెప్పుడు వస్తాయి, కేసీఆర్ ని మళ్లీ ముఖ్యమంత్రి ఎప్పుడూ చేస్తామని ప్రజలు ఎదురుచూస్తున్నారు.కానీ నేడు ప్రభుత్వ వైఫల్యాలు, పాలనలో కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత, యువతను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్న తీరును ప్రజలకు వివరించి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయానికి కృషిచేయాలన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపులో మంచి మెజారిటీ సాధించేలా నాయకులు, కార్యకర్తలకు కృషి చేయాలి.ఈ సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు సంబంధిత నాయకులు పాల్గొన్నారు.

బాలయ్యనగర్‌ను మరింత అభివృద్ధి చేస్తా

బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

కుత్బుల్లాపూర్ నవంబర్ 2(జనం సాక్షి)కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజుల రామారం 125వ డివిజన్ బాలయ్య నగర్ ను మరింత అభివృద్ధి చేయనున్నట్లు ప్రజల మౌలిక వసతుల కల్పననే లక్ష్యంగా పనిచేయనున్నట్లు ఎమ్మెల్యే కె.పి వివేకానంద తెలిపారు. ఈ మేరకు సోమవారం 125 - గాజుల రామారం డివిజన్ బాలయ్య నగర్ లో దాదాపు 47.50 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ఆదివారం సాయంత్రం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.నిరుపేదలు అధికంగా నివసించే బాలయ్య నగర్ బస్తీ నిలబెట్టేందుకు బస్తీ వ్యవస్థాపకులు ఎల్లయ్య చేసిన త్యాగం మరువలేనిదని, బాలయ్య నగర్ లో మౌలిక వసతుల కల్పనలో భాగంగా గత పన్నండేళ్ళ కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి భూగర్భ డ్రైనేజీ, సిసి రోడ్లు, వీధి దీపాలను ఏర్పాటు చేయడం జరిగిందని, రానున్న రోజుల్లో కూడా మౌలిక వసతుల కల్పనతో పాటు కమ్యూనిటీ హాల్ నిర్మాణము,



బతుకమ్మ ఘాట్, ఛత్ పూజ గాట్లను నిర్మించేందుకు మరింత కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో బాలయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఈ.నాగేష్ ఉపాధ్యక్షులు సివిఎస్ఐ, ప్రధాన కార్యదర్శి ఈ.పార్వతి శ్యాంసుందర్, గంగయ్య, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, నవాబ్ భాయ్, ఇబ్రహీం ఖాన్, నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బోరబండలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

లేబర్ అడ్డా సమీపంలో మృతదేహం గుర్తింపు
మృతికి కారణాలపై పోలీసుల దర్యాప్తు

అమీర్పేట్బో / బోరబండ, జనం సాక్షి: హైదరాబాద్‌లోని బోరబండ సైట్-3 పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. సోమవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో లేబర్ అడ్డా సమీపంలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఎదురుగా సుమారు 45 ఏళ్లకు పైబడిన వ్యక్తి మృతదేహం ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న బోరబండ పోలీసులు పరిశీలించి అవసరమైన చర్యలు



చేపట్టారు. మృతుడి వివరాలు, మరణానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

జర్నలిస్టులపై దాడులు జరిపే అసాంఘిక చర్యలు మానుకోవాలి

లయన్ సత్యనారాయణ



కాప్రా,నవంబర్ 2, (జనం సాక్షి) : సమాజంలో ఉన్న అసమానతలను రూపు మాపడానికి ప్రజా సంక్షేమం కోసం నిజాలను నిర్భయంగా వెల్లడిస్తున్న జర్నలిస్టులపై దాడులు చేసే అసాంఘిక చర్యలను మానుకోవాలని ప్రముఖ సామాజికవేత్త లయన్ సత్యనారాయణ పేర్కొన్నారు. జర్నలిస్టులపై దాడుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని పరిధిలో ఆయన ఏర్పాటు చేసిన సమావేశంలో జర్నలిస్టుల పై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. పాలకులు ప్రజలకు మధ్య ఉన్న ఇబ్బందులను నిర్భయంగా బయటపెట్టి పత్రికల్లో వివిధ ఛానల్లో ప్రచురిస్తున్న నిర్భయమైన జర్నలిస్టులపై దాడులు చేస్తే సహించేది లేదన్నారు. ప్రజా సంక్షేమం కోసం తమ సంక్షేమాన్ని సైతం విస్మరించి రాత్రింబవళ్లు కృషి చేస్తున్న పాత్రికేయుల కృషి మరువలేనిదన్నారు. తమ కుటుంబ సంక్షేమాన్ని సైతం లెక్కచేయకుండా న్యాయం కోసం ధర్మం కోసం పాటుపడుతున్న పాత్రికేయులకు తామంతా అండగా నిలుస్తామని స్పష్టం చేశారు.

త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా, లో వోల్టేజ్ సమస్యల పరిష్కారానికి వినతి



హయత్ నగర్, నవంబర్ 2 (జనం సాక్షి)సాహెబ్‌నగర్ డివిజన్ పరిధిలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కెతావత్ రమేష్ నాయక్ విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు. చంపాపేటలోని విద్యుత్ శాఖ డిప్యూటీ ఇంజనీర్ (డీఈ)ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆయన, ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ అందించిన లేఖను అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా సాహెబ్‌నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా లేకపోవడం, లో వోల్టేజ్ సమస్యల కారణంగా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డీఈ దృష్టికి తీసుకెళ్లారు. ఆయా కాలనీలకు తక్షణమే త్రీ ఫేజ్ విద్యుత్ సౌకర్యం కల్పించడంతో పాటు, లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని కోరారు.దీనిపై సానుకూలంగా స్పందించిన డిప్యూటీ ఇంజనీర్ సమస్యలను త్వరలోనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు రమేష్ నాయక్ తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని కెతావత్ రమేష్ నాయక్ పేర్కొన్నారు.

బహిరంగంగా మద్యం సేవించి న్యూసెన్స్ ఐదుగురిపై కేసులు

చెంగిచెర్ల శ్రీనివాస్ వైన్స్ సమీపంలో రోడ్డుపై మద్యం సేవిస్తూ హల్‌చల్



బోడుప్పల్-జనంసాక్షి:బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిపై మేడిపల్లి పోలీసులు చర్యలు చేపట్టారు.ఈ క్రమంలో రోడ్డుపై మద్యం సేవిస్తూ న్యూసెన్స్‌కు పాల్పడిన ఐదుగురిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు.మేడిపల్లి సీఐ డి. జలంధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..అక్టోబర్ 31వ తేదీ రాత్రి చెంగిచెర్ల ఎక్స్ రోడ్డు సమీపంలోని శ్రీనివాస్ వైన్స్ వద్ద ఐదుగురు వ్యక్తులు బహిరంగంగా మద్యం సేవిస్తూ రోడ్డుపై న్యూసెన్స్‌కు పాల్పడ్డారు.దీంతో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తున్న వారిని గుర్తించిన పోలీసులు డి. అంబదాస్ (38), బి. శ్రీకాంత్ (29), మేకల మహేష్ (30), కె. లక్ష్మణ్ (34), ఎం. చిరంజీవి (42)లపై కేసులు నమోదు చేశారు. అనంతరం వారిని కోర్టులో హాజరుపరిచినట్లు సీఐ వెల్లడించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే ఉపేక్షించేది లేదని సీఐ హెచ్చరించారు. ఇలాంటి చర్యలకు పాల్పడే వారి సమాచారాన్ని ప్రజలు వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఆయన కోరారు.

జనంసాక్షి

తెరవెనుక పొలిటికల్ స్కెచ్

ప్రజాసేవ ముసుగులో 'వలస' పెట్టుబడులా?

- స్థానికత లేనివారికి యాలాలపైనే ఎందుకంత ప్రేమ?
- కుటుంబ శుభకార్యాల పేరుతో ప్రచార ఆర్భాటాలు
- ఫొటోల ప్రచారం.. ఓట్ల రాజకీయాలపై మండలంలో చర్చ



యాలాల, నవంబర్ 2 (జనంసాక్షి): వికారాబాద్ జిల్లా యాలాల మండలంలో ఇటీవల చోటుచేసుకుంటున్న కొన్ని స్వచ్ఛంద కార్యక్రమాలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. స్థానిక పరిస్థితులపై పెద్దగా అవగాహన లేని కొందరు వ్యక్తులు, సంస్థలు సుదూర ప్రాంతాల నుంచి వచ్చి ఒక్కసారిగా సేవా కార్యక్రమాలు చేపట్టడం వెనుక రాజకీయ ప్రయోజనాలు ఉన్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. స్థానికంగా కొందరి మార్గదర్శకత్వంలో సాగుతున్న ఈ కార్యక్రమాలు ప్రజాసేవ కోసమా? లేక భవిష్యత్తు రాజకీయ అవసరాల కోసం ముందస్తు పెట్టుబడులా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

పరాయి శక్తుల అడుగులు.. స్థానికుల మార్గదర్శకత్వం

యాలాల మండలంలో ఇటీవల కొన్ని స్వచ్ఛంద సంస్థల కార్యకలాపాలు పెరిగాయి. బయటి ప్రాంతాల నుంచి వస్తున్న సంస్థలు స్థానిక పరిస్థితులను స్వయంగా పరిశీలించకుండా, ఇక్కడి కొందరు వ్యక్తులు అందించే సమాచారంపైనే ఆధారపడుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో కార్యక్రమాల నిర్వహణ, ప్రచారానికి పెద్దపీట వేస్తూ మండలాన్ని రాజకీయ ప్రయోగాలకు వేదికగా మార్చుతున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

శుభకార్యాలకూ ప్రచార హంగులా?

కుటుంబ సభ్యులు తమ ఆర్థిక స్థోమతకు అనుగుణంగా నిర్వహించుకునే వ్యక్తిగత శుభకార్యాలను సైతం కొన్ని సంస్థలు స్వచ్ఛంద సేవ పేరుతో ప్రచార కార్యక్రమాలుగా మలచడంపై విమర్శలు వస్తున్నాయి. కుటుంబ వేడుకలకు ఆర్థిక సహాయం అందించడం కంటే, వాటిని ఆర్భాటంగా నిర్వహించి ఫొటోలు, ప్రచారానికి ఉపయోగించుకోవడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నిజంగా అవసరంలో ఉన్నవారికి చేయూతనివ్వాల్సిన సంస్థలు వ్యక్తిగత వేడుకలపై నిధులు వెచ్చించడం వెనుక ఉద్దేశం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

కరువు సమస్యలపై దృష్టి పెట్టరా?

మరోవైపు మండలంలోని పలు గ్రామాలు తాగునీటి ఎద్దడితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. భూగర్భ జలాలు అడుగంటడంతో ప్రజలు, పశువులకు నీటి కష్టాలు తప్పడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రచార ఆర్భాటాలకు ఖర్చు చేసే నిధులను బావులు, బోర్ల మరమ్మతులు, నీటి ట్యాంకుల ఏర్పాటు వంటి అవసరాలకు వినియోగిస్తే గ్రామాలకు శాశ్వత ప్రయోజనం చేకూరుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తే మేలు

మండలంలో వైద్య సదుపాయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరతతో పాటు నిరుద్యోగ సమస్య కూడా ఉంది. ఉన్నత చదువులు చదివిన యువత ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారు. ఇలాంటి సమస్యలను పరిష్కరించే దిశగా స్వచ్ఛంద సంస్థలు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ప్రచార కార్యక్రమాలకు ఖర్చు చేసే నిధులతో చిన్న పరిశ్రమలు, స్వయం ఉపాధి కేంద్రాలు ఏర్పాటు చేసి కనీసం పదిమంది నిరుద్యోగులకు శాశ్వత ఉపాధి కల్పిస్తే వారి కుటుంబాలకు ఆసరాగా నిలుస్తుందని సూచిస్తున్నారు. ఫొటోల ప్రచారం, తాత్కాలిక హడావుడి కంటే తాగునీరు, వైద్యం, విద్య, ఉపాధి వంటి మౌలిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతున్నారు.

సిఎంసి కార్యాలయానికి ప్రజావాణిలో 50 ఫిర్యాదులు



శేరిలింగంపల్లి, నవంబర్ 02 (జనంసాక్షి) : సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(సిఎంసి) ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదుదారులు పాల్గొని 50 ఫిర్యాదులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పలువురు ఉన్నతాధికారులు మాట్లాడుతూ సిఎంసి పరిధిలోని వివిధ ప్రాంతాలనుండి ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులను నేరుగా కార్పొరేషన్ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. కాగా ఇందులో ప్రధానంగా టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి 27, వెటర్నరీ విభాగం నుండి 01, ఇంజినీరింగ్ విభాగం నుండి 14, రెవెన్యూ (ప్రాపర్టీ టాక్స్) విభాగం నుండి 01, శానిటేషన్ విభాగానికి సంబంధించి 02, ట్రేడ్ లైసెన్స్ విభాగంనుండి 01, సరస్సుల విభాగం నుండి 02, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ నుండి 01 ఫిర్యాదు అందినట్లు సిఎంసి అధికారులు వెల్లడించారు. స్వీకరించిన ప్రతి వినతికి ప్రత్యేక గ్రీవెన్స్ ఐడి మరియు ట్రాకింగ్ లింక్ కేటాయించడం జరిగిందని వారు తెలిపారు. తద్వారా ప్రజలు తమ ఫిర్యాదు పరిష్కార స్థితిని తెలుసుకునే అవకాశం కల్పించడంతోపాటు, ఫిర్యాదుల పరిష్కారాన్ని పారదర్శకంగా పర్యవేక్షించే విధానం అమలు చేస్తున్నారు. ప్రజలు సమర్పించిన ఫిర్యాదులను ప్రాధాన్యతతో పరిశీలించి, అవసరమైన చర్యలు చేపట్టి సకాలంలో పరిష్కరించడానికి నిబద్ధతతో పనిచేస్తామన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా కార్పొరేషన్ దృష్టికి తీసుకువచ్చే అవకాశం కల్పిస్తుండడంతోపాటు ఫిర్యాదులపై క్రమబద్ధమైన పర్యవేక్షణ మరియు తదుపరి చర్యలకు వేదికగా కొనసాగుతోందని అధికారులు మీడియాకు వివరించారు.

మియాపూర్ సర్కిల్ పరిధిలో...

శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ సర్కిల్ పరిధిలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారులనుండి మొత్తం 06 ఫిర్యాదులు అందగా టౌన్ ప్లానింగ్ విభాగం నుండి 03, ఇంజనీరింగ్ భాగం నుండి 02, అర్బన్ బయోడైవర్సిటీ విభాగం నుండి 01 ఫిర్యాదు అందినట్లు అధికారులు వెల్లడించారు. ప్రజల నుండి అందిన ఫిర్యాదులకు ప్రథమ ప్రాధాన్యతను కల్పిస్తూ మెరుగైన పౌర సేవలను అందిస్తూనే ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించడానికి కృషి చేయాల్సిందిగా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆదేశించినట్లు అధికారులు తెలిపారు.

చేవెళ్లలో గంజాయి సేవిస్తూ నలుగురు పట్టివేత

చేవెళ్ల, నవంబర్ 02 (జనంసాక్షి) : చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని చేవెళ్ల గ్రామం జమ్మిగడ్డలో నల్లపోచమ్మ ఆలయం సమీపంలోని బహిరంగ ప్రదేశంలో గంజాయి సేవిస్తున్న నలుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం మధ్యాహ్నం సుమారు 3:45 గంటల సమయంలో కొంతమంది వ్యక్తులు బహిరంగ ప్రదేశంలో సిగరెట్లలో గంజాయి కలుపుకొని సేవిస్తూ స్థానికులకు ఇబ్బందులు కలిగిస్తున్నారనే సమాచారం చేవెళ్ల ఎస్ఐ సి. కోటేశ్వర్‌రావుకు అందింది. దీంతో ఆయన ఉన్నతాధికారులకు సమాచారం అందించి, క్లూస్ టీమ్ సహాయంతో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడ గంజాయి సేవిస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకొని విచారించారు. పవన్ ఖండాజీ గైక్వాడ్ (19), గిరిగళ్ల నరేందర్ (23), ఉరడి భరత్ (26), కుమ్మరి బబ్లూ (26)గా గుర్తించారు. విచారణలో తాము గంజాయిని సిగరెట్లలో కలుపుకొని సేవించే అలవాటు ఉందని, వ్యక్తిగత వినియోగం కోసం ధూలపేట ప్రాంతం నుంచి గుర్తుతెలియని వ్యక్తుల వద్ద గంజాయిని కొనుగోలు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నలుగురి వద్ద పరిసర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించగా గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలు లభించలేదు. దీంతో క్లూస్ టీమ్ సహాయంతో టెస్టింగ్ కిట్ల ద్వారా పరీక్షలు నిర్వహించగా నలుగురికీ టిహెచ్‌సీ పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. ఈ ఘటనపై చేవెళ్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగానికి దూరంగా ఉండాలని, బహిరంగ ప్రదేశాల్లో మత్తు పదార్థాలు సేవిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

అక్షర దీపం ఆత్మహత్య.

కాకతీయ యూనివర్సిటీలో షాద్ నగర్ పట్టణానికి చెందిన లా విద్యార్థిని చంద్రకళ ఆత్మహత్య..


రంగారెడ్డి జిల్లా ప్రతినిధి: (జనంసాక్షి) : చదువుకు, పేదరికం అడ్డంకి కాదని, విజ్ఞానం అద్దాల మేడలోనే కాదు పూరి గుడిసెల్లో కూడా పేదరికంలో కూడా ఉంటుందని చాటి చెప్పిన డా.బిఆర్.అంబేద్కర్ మాటలను ఓ నిరుపేద యువతీ నిరూపించింది గుడిసెల్లోనే ఉంటూ పిజి,ఎంఏ,తెలుగు పూర్తి చేసింది ఆ తర్వాత ఉత్తమ భవిష్యత్తు లక్ష్యంతో ఉన్నత చదువుల కోసం వెళ్లిన విద్యార్థిని వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్య చేసుకుంది, కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శాతవాహన యూనివర్సిటీలో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణానికి చెందిన డాకూరి చంద్రకళ(30) ఎస్‌యూ యూనివర్సిటీలో ఎల్ఎల్ బి,ద్వితీయ సంవత్సరం చదువుతూ వసతి గృహంలోనే ఉంటుంది కొద్ది రోజుల క్రితం దసరా సెలవులకు ఇంటికి వెళ్లి వచ్చిన ఆమె వసతి గృహంలోని ఫ్యానుకు ఉరి వేసుకొని మృతి చెందింది 2024 నవంబర్ 17న జనంసాక్షి దినపత్రికలో మహిళా స్వరాజ్యంలో, వేదసే వెన్నెల, వెలుగుతున్న చంద్రకళ పూరి గుడిసెలో వెలుగుతున్న అక్షర దీపం అంటూ,జనంసాక్షి ఒక ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది కాగితాలు ఏరుకుంటూ జీవనం సాగిస్తున్న కుటుంబం నుండి గుడిసెలో ఉంటూ పిజి ఎంఏ ,తెలుగు పూర్తి చేసిన పేద విద్యార్థిని అమ్మానాన్నల ఆశాదీపంగా చంద్రకళ అంటూ ఒక కథనాన్ని ప్రచురించింది ..

తల్లిదండ్రుల ఆశలు ఆవిరి.!

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణానికి చెందిన డాకూరి చిన్నయ్య లక్ష్మమ్మ దంపతులకు ఏకైక కుమార్తె చంద్రకళ వీరిది నిరుపేద కుటుంబం ప్రస్తుతం పట్టణంలోని డబ్ లు, బెడ్ రూమ్ ఇళ్లలో నివాసం ఉంటున్నారు చిన్ననాటి నుండి చంద్రకళ చదువుల్లో ఎంతో చురుగ్గా ఉండేది ఆమె విద్యాభ్యాసం మొత్తం ప్రభుత్వ పాఠశాల కళాశాలలోనే సాగింది లాయర్ లేదా కానిస్టేబుల్ కావాలని కోరికతో చంద్రకళ పరీక్షలు కూడా రాసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు నిత్యం తమ బాగోగుల గురించి చంద్రకళ ఆలోచించేదని ఆమె మృతితో తల్లిదండ్రులు తీవ్ర భావోద్వేగానికి గురవుతున్నారు.

కట్టెకోత మిషన్‌కు అనుమతులు ఇవ్వొద్దు

మున్సిపల్ కమిషనర్‌కు కాలనీవాసుల వినతి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) : షాద్ నగర్ పట్టణంలోని రెండోవ వార్డ్ తిలక్ నగర్, కాలనీ, బృందావన్ కాలనీవాసులు మున్సిపల్ అధికారులతో పాటు ఫారెస్ట్ అధికారులకు కట్టెల కోత మిషన్ కు, అనుమతులు ఇవ్వొద్దని లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు కాలనిలలో కట్టెకోత మిషన్ ఏర్పాటు చేస్తే వాటి నుండి వచ్చే శబ్దాలతో పాటు కట్టే కోత నుండి వచ్చే పొట్టు చెత్తాచెదారం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తు తాయని వీటికి పర్మిషన్ అనుమతులు ఇవ్వకూడదని కాలనీల వాసులు మున్సిపల్ కమిషనర్ కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు ఫిర్యాదును స్వీకరించిన కమిషనర్ అనుమతులు ఇవ్వనని హామీ ఇచ్చినట్లు కాలనీల వాసులు తెలిపారు కాని తీరా చూస్తే అనుమతులు ఇచ్చే విధంగా ప్రవర్తిస్తున్న తీరుపై కాలనివాసూలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అర్హులైన ప్రతి ఒక్క పట్టభద్రుడు ఓటును నమోదు చేసుకోవాలి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు



శేరిలింగంపల్లి, నవంబర్ 02 (జనంసాక్షి) : పట్టభద్రుల నియోజకవర్గంలో ప్రతి ఒక్క పట్టభద్రుడు తమ ఓటును ఎన్నికలలో వినియోగించుకోవడం ద్వారా నిజమైన ప్రజా నేతకు పట్టం కట్టాల్సిన అవసరం ఉందని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలియజేశారు. ఈ మేరకు సోమవారం బిఆర్ఎస్ సీనియర్ నేత, చందానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి నేతృత్వంలో కార్యకర్తలతో కలిసి ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కృష్ణారావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థను పరిరక్షించాలన్నా... ప్రజాస్వామ్య స్పేచ్ఛను, నైతికతను ఇనుమడింపజేయాలన్నా అది ఖచ్చితంగా పట్టభద్రుల రాజకీయ చైతన్యంతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ క్రమంలో ఉమ్మడి చందానగర్ డివిజన్ కీలక నేతలతో నిర్వహించిన సమీక్షలో పలు ఆదేశాలను చారి చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రతి డివిజన్ కు టిఆర్ఎస్ పార్టీ పక్షాన కనీసం 3 వేల నుండి 4 వేల పట్టభద్రుల ఓట్లను నమోదు చేయించడంతోపాటు తప్పకుండా పార్టీ అభ్యర్థికి అవి చెల్లుబాటు అయ్యేలా ప్రతి బిఆర్ఎస్ నాయకుడు, కార్యకర్త అహర్నిశలు కృషి చేయాలని, త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో గులాబీ జెండా రెపరెపలాడాలని ఆయన పిలుపునిచ్చారు. చందానగర్ డివిజన్ పరిధిలో బిఆర్ఎస్ నేత బొబ్బ నవతారెడ్డి చేపడుతున్న పార్టీ సంబంధ కార్యక్రమాలు నిర్మాణాత్మకంగా ఉంటున్నాయని, మహిళా లోకానికి స్ఫూర్తిగా, రాజకీయ చైతన్యానికి ప్రతీకగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

జనంసాక్షి

వట్టిమీనపల్లిలో శ్రీ అదితి గోక్షేత్రం ప్రారంభం

- గోక్షేత్రం ఆధ్యాత్మిక చైతన్యానికి కేంద్రంగా ఎదగాలి: స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- గోమాతకు భారతీయ సంస్కృతిలో విశిష్ట స్థానం
- గోరక్షణ ధార్మిక, సామాజిక బాధ్యత
- స్పీకర్‌కు ఆశీస్సులు అందించిన గణపతి సచ్చిదానంద స్వామీజీ



నవాబుపేట, నవంబర్ 2 (జనంసాక్షి): వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం వట్టిమీనపల్లి గ్రామంలోని గోవర్ధనగిరిపై నూతనంగా నిర్మించిన శ్రీ అదితి గోక్షేత్రం ప్రారంభోత్సవం, శ్రీ దత్తాత్రేయ స్వామి, శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహాల ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ శాసనసభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అవధూత దత్తపీఠాధిపతి శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ చేతుల మీదుగా గోక్షేత్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామీజీ స్పీకర్‌కు ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ గోశాలల ఏర్పాటు మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను భవిష్యత్ తరాలకు అందించే పవిత్రమైన ప్రయత్నమని అన్నారు. భారతీయ సంస్కృతిలో గోవుకు విశిష్ట స్థానం ఉందని, వ్యవసాయం, గ్రామీణ జీవన విధానం, ఆర్థిక వ్యవస్థకు గోవు ఎంతో తోడ్పడుతుందని పేర్కొన్నారు. గోపూజ, గోసేవ, గోరక్షణకు మన సంప్రదాయంలో ప్రత్యేక స్థానం ఉందన్నారు.గోవును పూజించడం అంటే ప్రకృతిని, జీవజాలాన్ని గౌరవించడమేనని స్పీకర్ తెలిపారు. గోరక్షణ కేవలం ధార్మిక బాధ్యత మాత్రమే కాకుండా సామాజిక బాధ్యత కూడా అని పేర్కొన్నారు. వ్యవసాయ రంగం అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న నేపథ్యంలో గోశాలలు రైతులకు మార్గదర్శక కేంద్రాలుగా నిలవాలని ఆకాంక్షించారు.

శ్రీ అదితి గోక్షేత్రం గోవుల సంరక్షణకే పరిమితం కాకుండా ఆధ్యాత్మిక చైతన్యానికి కేంద్రంగా ఎదగాలని, సమాజ సేవలో ఆదర్శంగా నిలవాలని స్పీకర్ ఆకాంక్షించారు. పిల్లలకు సంపదతోపాటు సంస్కృతిని కూడా వారసత్వంగా అందించాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామా వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేడిపల్లి వెంకటయ్య, సర్పంచుల సంఘం అధ్యక్షుడు కావలి కొండల్ యాదవ్, స్థానిక సర్పంచ్ గాజులగూడెం నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ సురేందర్ రెడ్డి, గోక్షేత్రం స్థలదాత వెంకట్ రెడ్డి, కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, స్వామీజీలు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజలలో మార్పు రావాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి
- మండలంలో జరుగుతున్న నేరాలు, ఘోరాలను ప్రభుత్వం అరికట్టాలి



మొయినాబాద నవంబర్ 02 జనం సాక్షి: ప్రజలలో మార్పు తెచ్చేందుకు ప్రభుత్వం ద్వారా అందరం కృషి చేయాలని అందులో భాగంగా పోలీసులు విద్యార్థులకు అవగాహన కల్పించాలని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి అన్నారు. సోమవారంఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ మొయినాబాద్లో ఎన్నో విద్యా సంస్థలు ఉన్నప్పటికి విద్యార్థులకు అవగాహన కల్పించడంలో తమవంతు కృషిగా ప్రభుత్వం ద్వారా అవగాహన కల్పించాలన్నారు. చెడు అలవాట్లే విద్యార్థులకు శాపంగా మారుతున్నాయని పేర్కొన్నారు. నేడు సమాజంలో గంజాయి, డ్రగ్స్ ఎంతో విద్యార్థులకు శాపంగా మారుతుందని వారి బావి జీవితాలకు వులిస్టావ్‌గా ఉంటుందని అన్నారు. అలాంటి కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొనకుండా ప్రభుత్వం ద్వారా పోలీసు అధికారులు అవగాహన కల్పించి విద్యార్థుల భవిష్యత్తు కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. కేజీరెడ్డి విద్యార్థుల మృతి సంఘటన ఎంతో బాధాకరమన్నారు. విద్యార్థులలో చైతన్యం తేవాల్సిన బాధ్యత విద్యా సంస్థలతో పాటు అధికారులు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.

అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

టిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం అసెంబ్లీ ఇంచార్జ్ బేగరి రాజు

మొయినాబాద్ జనం సాక్షి : ఎమ్మెల్సీ ఓటర్ నమోదుకు అర్హులైన ప్రతి పట్టభద్రుడు తమ ఓటును నమోదు చేసుకోవాలని టిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం అసెంబ్లీ ఇన్చార్జ్ బేగరి రాజు అన్నారు సోమవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యలను శాసనమండలిలో నిరుద్యోగుల యువతి యువకుల కోసం సమర్థవంతంగా తమ గలాన్ని ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమన్నారు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు సమాజంలో ఓటు కీలకమని స్పష్టం చేశారు ఓటర్ నమోదు కోసం ఓటర్ ఐడి, ఆధార్ కార్డు, డిగ్రీ, లేదా గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్, పాస్ ఫోటో, మొబైల్ నెంబర్ అవసరమని తెలిపారు అర్హులైన ప్రతి పట్టభద్రుడు వెంటనే నమోదు చేసుకోవడంతో పాటు తమ పరిసరాల్లోని ఇతర పట్టభద్రులను కూడా ఓటరుగా నమోదు చేయించడానికి సూచించారు ఓటు ద్వారా సరియైన నాయకున్ని ఎన్నుకొని అవకాశం ఉంటుందని వెల్లడించారు రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉంది అని గుర్తు చేశారు నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి చట్టసభల్లో సరియైన ఎమ్మెల్సీ ని అభ్యర్థిని ఎన్నుకోవాలని సూచన చేశారు

ప్రజావాణి అర్జీలను అధికారులు తక్షణమే పరిశీలించాలి

అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి(జనంసాక్షి): ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు పరిశీ లించి తక్షణమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు కిరణ్మయి, చంద్రా ండ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఈ జిల్లా సమీకృత కార్యాలయంలో 116 ఫిర్యాదులు వచ్చాయన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ... ప్రజావాణిలో అందిన ప్రతి అర్జీపై సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల న్నారు. పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు సమీక్షించాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ సంబంధించి 67 ఫిర్యాదులు,ఇతర శాఖలకు 49 ఫిర్యాదులు వచ్చాయన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారదా దేవి,పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

రైతుల రిలే నిరాహార దీక్షకు తాండూరు బీసీ సంఘం సంపూర్ణ మద్దతు

ప్రభుత్వానికి రైతులపై ఎందుకింత చిన్నచూపు. బీసీ నేత రాజ్‌కుమార్



తాండూరు నవంబర్ 2(జనంసాక్షి) : కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మల్కయ్య, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న రైతుల రిలే నిరాహార దీక్ష ఎనిమిదవ రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు తాండూరు బీసీ సంఘం ప్రతినిధులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం నేత రాజ్‌కుమార్ మాట్లాడుతూ చట్టప్రకారం రైతులకు దక్కాల్సిన పరిహారం ఇవ్వడానికి ప్రభుత్వానికి ఉన్న అభ్యంతరమేంటి. రైతులు తమ హక్కుల కోసం రోడ్డెక్కి నిరాహార దీక్షలు చేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని రైతులకు చట్టబద్ధంగా రావాల్సిన పరిహారాన్ని వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మల్కయ్య, మహేందర్, రాష్ట్ర బీసీ నాయకులు సయ్యద్ షుకూర్, జిల్లా బీసీ నాయకులు గడ్డం వెంకటేష్, బీసీ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ బస్వరాజ్, బీసీ నాయకులు జోసెఫ్, దుబాయ్ వెంకట్, ప్రవీణ్, చిన్నా, వివేక్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అల్లాపూర్‌లో బండి ప్రతాప్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన శ్రీశైల్ రెడ్డి

తాండూరు నవంబర్ 2(జనంసాక్షి) మండలం అల్లాపూర్ గ్రామానికి చెందిన బండి ప్రతాప్ రెడ్డి సతీమణి ప్రథమ వర్ధంతి సందర్భంగా తాండూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీశైల్ రెడ్డి పంజుగుల వారి నివాసానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, రామలింగారెడ్డి, వెంకట్ రెడ్డి, ఇంతియాజ్ పటేల్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నేడు చర్లపల్లి సబ్ డివిజన్‌లో 'విద్యుత్ వినియోగదారుల దినోత్సవం'

కాప్రా, నవంబర్ 02 (జనం సాక్షి)

:చర్లపల్లి : దక్షిణ మండల విద్యుత్ పంపిణీ సంస్థ హబ్సిగూడ సర్కిల్ పరిధిలోని చర్లపల్లి సబ్ డివిజన్ కార్యాలయంలో నవంబర్ 03 మంగళవారం 'విద్యుత్ వినియోగదారుల దినోత్సవం' నిర్వహించనున్నట్లు అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ రామదాస్ ఒక ప్రకటనలో తెలిపారు.విద్యుత్ సరఫరా, బిల్లింగ్ వ్యత్యాసాలు, మీటర్ల సమస్యలు మరియు కొత్త కనెక్షన్లకు సంబంధించిన తమ సమస్యలను వినియోగదారులు నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని ఏడీఈ తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలోని వినియోగదారులు సమర్పించే అర్జీలను పరిశీలించి, వీలైనంత త్వరగా లేదా అక్కడికక్కడే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటారు. చర్లపల్లి పరిసర ప్రాంతాల విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని అధికారులు కోరారు.

హకీంపేటలో ఈనెల 7,8,9న రైతుమేళ నిర్వహణకు ఏర్పాట్లు ముమ్మరం

- నవంబర్ 9న 50వేల మందితో భారీ బహిరంగ సభకు సన్నాహాలు
- ఎడ్యుకేషన్ హబ్ పనుల పురోగతి,రైతుమేళ ఏర్పాట్లను పరిశీలించిన సీఎంవో ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్
- వికారాబాద్, నారాయణపేట కలెక్టర్లతో ఉన్నత స్థాయి సమీక్ష





బొంరాస్ పేట, నవంబర్ 2 (జనంసాక్షి): దుద్యాల మండలం హకీంపేటలో ఈనెల 7,8,9న రైతుమేళ భారీ ఎత్తున నిర్వహించేందుకు అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమాన్ని 50 ఎకరాలలో 170 స్టాళ్లు ఏర్పాటు చేయనున్నారు. ఈనెల 9న 50 వేల మంది రైతులతో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు చేస్తున్నారు.సోమవారం సీఎంవో ముఖ్య కార్యదర్శి ఎన్ .శ్రీధర్ వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రియాంక, వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, వివిధ ఉన్నత స్థాయి అధికారులతో కలిసి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా రైతుమేళ నిర్వహించే ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్న సభాస్థలి,స్టాళ్ల ఏర్పాటు, వీఐపీ గ్యాలరీ,పార్కింగ్, భోజన వసతి తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. హకీంపేట ఎడ్యుకేషన్ హబ్‌లో కొనసాగుతున్న నిర్మాణ పనులను సీఎంవో ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్ వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, పలువురు ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించారు.నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసి, నాణ్యత ప్రమాణాలు పాటించి, అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడు రోజులపాటు పర్యటించనున్న నేపథ్యంలో వికారాబాద్,నారాయణపేట జిల్లా కలెక్టర్లు, రాష్ట్ర, జిల్లా ఉన్నత స్థాయి అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాన్ని సీఎంవో ముఖ్య కార్యదర్శి ఎన్ .శ్రీధర్ నిర్వహించారు.ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా రైతు మేళా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్, పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ బి. గోపి, ఉద్యానవన శాఖ డైరెక్టర్ యాస్మిన్ భాష, వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజు గుట్టూర్, కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ మీనా,రాష్ట్ర ,జిల్లా స్థాయి ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేటి దూడలే... రేపటి పాడి పశువులు

- పశుగ్రాసాల పెంపకంపై రైతులు ప్రత్యేక దృష్టి సారించాలి.
- మండలంలోని అన్ని గ్రామాల్లో నట్టల నివారణ కార్యక్రమం.
- ఈ నెల 7వ తేదీ వరకు దూడలకు నట్టల మందుల పంపిణీ.
- రైతులు, సర్పంచులు కార్యక్రమానికి సహకరించాలి.
- పశుగ్రాసాల సాగుతో ప్రభుత్వ ఆర్థిక సహాయం పొందవచ్చు.



ధారూర్,నవంబర్ 02 (జనంసాక్షి) జాబ్ కార్డు కలిగిన ప్రతి రైతు పశుగ్రాసాల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించాలని ధారూర్ మండల పశుసంవర్ధక శాఖ లైవ్‌స్టాక్ అధికారి సురేందర్ నాయక్ సూచించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం నుంచి ఈ నెల 7వ తేదీ వరకు లేగ దూడలు, గేదె దూడలకు నట్టల నివారణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రతి రైతు తమ వద్ద ఉన్న ఆవు,గేదె దూడలకు తప్పనిసరిగా నట్టల నివారణ మందులు తాగించాలని కోరారు.ఈ కార్యక్ర మాన్ని విజయవంతం చేసేందుకు మండల లోని సర్పంచులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.నేటి దూడలే రేపటి పాడి పశువులని, పశు సంపద అభివృద్ధికి చిన్న వయసు నుంచే దూడల ఆరోగ్యంపై శ్రద్ధ చూపడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. రాబోయే ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి వసతి ఉన్న ప్రతి రైతు పశుగ్రాస విత్తనాలను సాగు చేయాలని సూచించారు. అలాగే వీబీజీ రామ్‌జీ పథకం కింద పశుగ్రాసాల పెంపకాన్ని చేపట్టడం ద్వారా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆర్థిక ప్రయోజనాలు కూడా పొందవచ్చని తెలిపారు. పశువులకు సరిపడా పచ్చి మేత అందుబాటులో ఉంటే వేసవిలో మేత కొరతను అధిగమించడంతో పాటు పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకోవచ్చని సురేందర్ నాయక్ ఈ సందర్భంగా వివరించారు.

చింతలకుంటలో సులభ్ కాంప్లెక్స్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

హయత్‌నగర్, నవంబర్ 2 (జనం సాక్షి) :
చింతలకుంట ఎల్‌పీటీ మార్కెట్ సర్వీస్ రోడ్డు వద్ద నూతనంగా నిర్మిస్తున్న సులభ్ కాంప్లెక్స్ పనులను ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దూర ప్రాంతాలకు ప్రయాణించే ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్న బస్‌స్టాప్ వద్ద సులభ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. నిర్మాణం పూర్తయిన అనంతరం ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం రెండుసార్లు తప్పనిసరి గా శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరిసర ప్రాంతాల్లో దుర్వాసన రాకుండా, ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు అందకుండా తగిన పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అదేవిధంగా, సర్వీస్ రోడ్డుపై ప్రతిరోజూ తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్న నేపథ్యంలో స్థానిక ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌ను పిలిపించి మాట్లాడారు. ఉదయం, సాయంత్రం రద్దీ సమయాల్లో ప్రత్యేక ట్రాఫిక్ డ్రైవ్ నిర్వహించి వాహనదారులు, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



అనంతరం సమీపంలోని సింధూర్ ఎన్‌క్లేవ్ కాలనీ ప్రతినిధులు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని కలిసి తమ కాలనీలోకి వెళ్లేందుకు ప్రత్యేక రహదారి ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

మెహిదీపట్నం బస్ పాస్ కేంద్రం వద్ద పార్కింగ్ తిప్పలు





గేట్లకు తాళాలు వేయడంతో విద్యార్థులు, ప్రయాణికుల తీవ్ర అవస్థలు

మెహిదీపట్నం: (జనం సాక్షి) : మెహిదీపట్నం బస్ పాస్ రిజర్వేషన్ కమ్ అడ్వాన్స్ కౌంటర్ వద్ద పార్కింగ్ సమస్య రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. ప్రాంగణం లోపల తగినంత ఖాళీ స్థలం (ఓపెన్ ప్లేస్) ఉన్నప్పటికీ, సంబంధిత అధికారులు గేట్లకు తాళాలు వేసి వాహనాలను లోపలికి అనుమతించడం లేదు. దీంతో బస్ పాస్ రెన్యూవల్ మరియు నూతన పాసుల కోసం వచ్చే వందలాది మంది విద్యార్థులు, ప్రయాణికులు తమ ద్విచక్ర వాహనాలను (టూ వీలర్స్) తప్పనిసరి పరిస్థితుల్లో బయట రోడ్డుపైనే పార్కింగ్ చేయాల్సి వస్తోంది. గేటు ముందు వాహనాలు నిలిపితే ₹500 జరిమానా విధిస్తామని పెద్ద అక్షరాలతో బోర్డులు ఏర్పాటు చేశారు. మరోవైపు రోడ్డుపై నిలిపిన వాహనాలకు ట్రాఫిక్ పోలీసులు జరిమానాలు (చలానాలు) విధిస్తుండడంతో విద్యార్థులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. లోపల స్థలం ఖాళీగా ఉన్నప్పటికీ తాళాలు వేసి తమను ఇబ్బందులకు గురిచేయడం ఏంటని బస్ పాస్ కోసం వచ్చిన విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా అవసరాల కోసం నిర్మించిన కేంద్రంలో ఖాళీ స్థలాన్ని అందుబాటులోకి తేకుండా గేట్లు మూసివేయడం సరికాదని విద్యార్థి సంఘాలు, వాహనదారులు పేర్కొంటున్నారు. సంబంధిత ఆర్టీసీ మరియు రవాణా శాఖ అధికారులు వెంటనే స్పందించి, మూసి ఉన్న గేట్ల తాళాలు తీయించి, ద్విచక్ర వాహనాలను లోపల పార్కింగ్ చేసుకోవడానికి అనుమతించాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.

ఇబ్రహీంపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం

వార్డుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి

చేవెళ్ల, నవంబర్ 02 (జనంసాక్షి) చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా కృషి చేస్తానని మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు ఇబ్రహీంపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆమె వార్డు కౌన్సిలర్ పైండ్ల మధుసూదన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వార్డుల్లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించి, వారి ఇబ్బందులను తొలగించేందుకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బండారి శైలజ ఆగిరెడ్డి, మాజీ సర్పంచ్ మల్లేష్, వార్డు సభ్యుడు రవీందర్ గౌడ్, చేవెళ్ల నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షుడు చాన్ పాషా, మున్సిపల్ మైనారిటీ అధ్యక్షుడు అజీమ్, గ్రామస్తులు బాల్ రెడ్డి, దర్శన్ గౌడ్, శివకుమార్, షాబుద్దీన్, ప్రశాంత్ రెడ్డి, బషీర్, సలీం, బాలయ్య, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో స్కూటరిస్ట్ మృతి

గుర్తుతెలియని వాహనంపై కేసు నమోదు చేసిన పోలీసులు

శామీర్ పేట్, అక్టోబర్ 2(జనం సాక్షి) : గుర్తు తెలియని వాహనం డీకొని స్కూటీ పై ఉన్న ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం..తూముకుంట గ్రామ పరిధిలోని తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ దాటిన తర్వాత రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.జగద్గిరి గుట్టకు చెందిన తుముకుంట మధుసూదన్ (45) అంథాయిపల్లి గ్రామంలో తన పని ముగించుకొని తన యాక్టీవ స్కూటీ నంబర్ టిఎస్ 07 ఈఆర్ 7958 పై ఇంటికి తిరిగి వెళ్తుండగా,గుర్తుతెలియని వాహనం అతని స్కూటీని ఢీకొట్టింది. ఈ ప్రమాదం లో మధుసూదన్ రోడ్డుపై పడిపోవడంతో తలకు ఛాతీకి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే 108 అంబులెన్స్ ద్వారా అల్వాల్‌లోని లోటస్ ఆసుపత్రి కి తరలించగా, మెరుగైన చికిత్స నిమిత్తం ఈఎస్ఐ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.ఈ ఘటనపై మృతుని మేనల్లుడు మద్దికుంట ప్రవీణ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ప్రమాదానికి కారణమైన గుర్తుతెలియని వాహనం, దాని డ్రైవర్‌ను గుర్తించేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. వాహనదారులు రోడ్లపై ప్రయాణించేటప్పుడు వేగ నియంత్రణ పాటిస్తూ, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి. ప్రమాదం జరిగి నప్పుడు బాధితులకు సహాయం చేయకుండా అక్కడి నుంచి పారిపోవడం చట్టరీత్యా నేరం. ప్రమాదంలో గాయపడిన వారికి వెంటనే సహాయం అందించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

బొంరాస్ పేట మండల ప్రజావాణికి ఆదరణ కరువు.. దరఖాస్తులు నిల్

- ప్రజావాణిని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- మండల పరిషత్ అభివృద్ధి అధికారి దయానంద్



బొంరాస్ పేట, నవంబర్ 2 (జనం సాక్షి): మండల కేంద్రాలలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఆదరణ కరువు అవుతుంది. ఇందుకు సోమవారం ప్రజావాణికి ఎలాంటి దరఖాస్తులు రాకపోవడమే నిదర్శనం.మండల కేంద్రాలలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు హాజరైన ఫిర్యాదుదారులు రావడం లేదు.ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి దయానంద్ మాట్లాడుతూ ప్రభుత్వము జిల్లా,రాష్ట్రస్థాయికి వెళ్లి సమస్యలను విన్నవించుకునేందుకు ప్రజలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతోనే మండల స్థాయిలో ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తుందని,మండల పరిధిలోని ప్రజలు తమ సమస్యలను తెలియజేసేందుకు ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బీజేపీ మహా పాదయాత్రలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కల్లెం నవజీవన్ రెడ్డి



హయత్‌నగర్, నవంబర్ 2 (జనం సాక్షి) : భారతీయ జనతా పార్టీ అధ్వర్యంలో నిర్వహించిన మహా పాదయాత్రలో హయత్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కల్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమానికి సంఘీభావంగా ఆయన బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రజల హక్కుల సాధన, కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో ఉన్న అంశాలను ప్రజలకు వివరించడమే లక్ష్యంగా ఈ పాదయాత్ర నిర్వహించినట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా కల్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తామని పేర్కొన్నారు.